మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 145 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 18 మే 2025 | వెల : 2-00




### బిన్‌లాడెన్ హతం తరహాలో
## ఆపరేషన్ సిందూర్

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు
- భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసింది
- ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లింది
- 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయి
- "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది

### ఆగస్టు 15 నుంచి
# మహిళలకు ఉచిత బస్సు





- జూన్‌లో 'తల్లికి వందనం'.. ఖాతాల్లోకి నగదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు
- గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్లు
- ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర
- అందరూ భాగస్వాములు కావాలి
- కర్నూలు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం

స్వర్ణసాగరం కర్నూలు

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే పింఛన్ రూ.వెయ్యి పెంచామని, ఏడాదికి రూ.36 వేల కోట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అన్న దాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రూ.20 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కర్నూలు జిల్లాలో పర్యటించారు. పాణ్యం నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రజావేదిక సభలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో మమేకం కావాలని, పర్యావరణ పరిరక్షణ కోసం చేయీ చేయీ కలిపి ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. 'ప్రతినెలా మూడో శనివారం - మిగతా3లో





### మద్యం కుంభకోణం కేసులో
## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలకు రిమాండ్

- ఏసీబీ కోర్టుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి
- సంచలనాలు వెలుగులోకి వస్తున్న మద్యం కుంభకోణం కేసు
- జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో నంబర్ 1, నంబర్ 2గా చెలామణి

స్వర్ణసాగరం అమరావతి

వైఎస్ కుటుంబానికి ముఖ్యంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో నంబర్ 1, నంబర్ 2గా చెలామణి అయిన సీఎంవో మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ కె.ధనుంజయరెడ్డి, అప్పటి సీఎం ఓఎస్‌డీ కృష్ణ మోహన్‌రెడ్డిలు మద్యం కుంభకోణం కేసులో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని శనివారం ఏసీబీ కోర్టుకు తరలించి జడ్జి ఎదుట హాజరు పరిచారు. అంతకుముందు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పటికే రాజ్ కెసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప, బాలాజీలను అరెస్టు - మిగతా3లో



### ఆమ్ ఆద్మీ పార్టీకి
## గట్టి దెబ్బ

- 13 మంది కౌన్సిలర్లు రాజీనామా..
- కొత్త పార్టీ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ
- సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



- పార్టీ నేతలకు విజయ్ కీలక ఆదేశాలు
- ఈ నెలాఖరులోపు పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ పూర్తి
- ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ

### రైతుల కోసమే
## కూటమి ప్రభుత్వం ఆలోచనలు

- వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేద
- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు

స్వర్ణసాగరం పాలకొల్లు

వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా - మిగతా3లో



### ఏపీకి మీ ఆశీస్సులు
# అందించండి



ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ వినతి
నిరంతరం అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు
కుటుంబంతో కలసి మోదీ నివాసానికి..
2 గంటలు సమావేశం
బ్రాహ్మణి, దేవాన్ష్‌కు ప్రధాని ఆశీస్సులు
'యువగళం' కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ
దేవాన్ష్‌తో ముచ్చట్లు.. కానుకగా చాక్లెటు




### వీసా గడువు మించిందా..
## బహిష్కరణ వేటు తప్పదు

- ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడి
- బహిష్కరణ ముప్పు తప్పదు
- అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాలి
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ

### ప్రధాని పర్యటన నేపథ్యంలో
# నిర్వాహక కమిటీ

- జూన్ 21 యోగా డే నాడు ప్రధాని మోదీ విశాఖపట్నంలో పర్యటిస్తారు.
- ఐదుగురు మంత్రులతో కూడిన ఈ కమిటీలో హోమ్, ఆరోగ్య, టూరిజం, సాంఘిక సంక్షేమ, మానవ వనరుల శాఖ మంత్రులు
- కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు
- జూన్ 21న ఏపీలో జరిగే ప్రపంచ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారు.
- 11వ అంతర్జాతీయ యోగా డేను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని చంద్రబాబు సర్కారు పట్టుదల



స్వర్ణసాగరం అమరావతి

ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో నిర్వాహక కమిటీ ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. జూన్ 21 యోగా డే నాడు ప్రధాని మోదీ విశాఖపట్నంలో పర్యటిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఈ నిర్వాహక కమిటీ ఏర్పాటు చేశారు. ఐదుగురు మంత్రులతో కూడిన ఈ కమిటీలో హోమ్, ఆరోగ్య, టూరిజం, సాంఘిక సంక్షేమ, మానవ వనరుల శాఖ మంత్రులుంటారు. కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు వ్యవహరిస్తారు. జూన్ 21న ఏపీలో జరిగే ప్రపంచ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా - మిగతా3లో

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పాక్‌తో భారత్ దౌత్య యుద్ధం



**న్యూఢిల్లీ :** ఉగ్రవాదంపై భారతదేశం పోరాటం మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా భారతదేశం నుండి ఏడు ప్రతినిధి బృందాలను కేంద్రం నియమించింది. వీరు ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న జీరో టోలరెన్స్ విధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పనున్నారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటంపై కేంద్రం నియమించిన ప్రతినిధులు ఈ నెలాఖరులో జఔ భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామిగా దేశాలలో పర్యటించనున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు సహకరించాలని, ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దుతు కోరనున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న సహించేది లేదన్న భారత్ నిర్ణయాన్ని స్వాగతించాలని ఎంపీల బృందం పలు దేశాల ప్రతినిధులను కోరనుంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం ఏకాభిప్రాయం, సమైక్యతను అఖిలపక్ష ఎంపీ ప్రతినిధులు విదేశాలకు వెళ్లి భారత్ స్టాండ్‌ను చాటిచెప్పనున్నారు. విదేశాలలో భారత్ అభిప్రాయాన్ని తెలిపేందుకు ఇతర పార్టీల ఎంపీలతో కమిటీలు వేయడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అయితే, గతంలో 1994లో ప్రధాని పీవీ నరసింహారావు ఐక్యరాజ్యసమితికి పంపిన ప్రతినిధుల బృందానికి విపక్షనేత ఏబీ వాజ్‌పేయి నాయకత్వం వహించారు. విపక్ష పార్టీకి చెందిన నేత అయినా, భారత్ గళాన్ని వినిపించడానికి కేంద్రం తరపున విదేశాలకు వెళ్లిన తొలి నేతగా వాజ్‌పేయి నిలిచారు.పలు పార్టీల పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాజకీయ నేతలు, విశిష్ట దౌత్యవేత్తలు ప్రతి ప్రతినిధి బృందంలో ఉంటారు. కేంద్రం తాజాగా ఏర్పాటు చేసిన ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించేది వీరే.

1) శశి థరూర్, కాంగ్రెస్
2) రవిశంకర్ ప్రసాద్, ఃఏఖ
3) సంజయ్ కుమార్ ఝా, ఏఆజ
4) బైజయంత్ పాండా, ఃఏఖ
5) కనిమొళి కరుణానిధి, ఆఓఐ
6) సుప్రియా సులే, ఔఅఖ
7) శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, శివసేన

మే 23 నుంచి దాదాపు పది రోజుల పాటు ఈ ప్రతినిధుల బృందాలు అమెరికా, యూకే, యూఏఈ, దక్షిణాఫ్రికా, జపాన్ దేశాలకు వెళ్లి పాకిస్తాన్ చేస్తున్న క్రాస్ బార్డర్ టెర్రరిజం, కాశ్మీర్ అంశంపై భారత్ ఎలా వ్యవహరించనుందని వివరించనున్నారు. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ ఎంపీల దౌత్యవేత్తల బృందాలను సమన్వయం చేయనున్నారు.ఉగ్రవాదంపై పోరాడేందుకు రాజకీయాలను పక్కనపెట్టి రావాలని కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలకు సూచించింది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలను తాము స్వాగతిస్తామని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత ఇటీవల జరిగిన అఖిపక్ష సమావేశంలో అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. అనంతరం కేంద్రం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని మొత్తం 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి నేలమట్టం చేసింది. అనంతరం నిర్వహించిన అఖిలపక్ష భేటీలోనూ కేంద్రం నిర్ణయాలకు తాము మద్దుతిస్తామని ప్రకటించారు. ఉగ్రవాదంపై దేశమంతా ఏకం కావాల్సిన సమయం ఇదేనని, రాజకీయాలను పక్కనపెట్టాలని అన్ని పార్టీల నేతలు భావిస్తున్నారు. ఉగ్రవాదంపై పాక్ తీరును ఎండగట్టేందుకు, ప్రపంచ వ్యాప్తంగా పాక్ నిజస్వరూపం భయటపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ, బీజేపీ పార్టీల ఎంపీలతో కమిటీలు ఏర్పాటు చేసింది. మొత్తం ఏడుగురు ప్రతినిధులు నేతృత్వం వహించేలా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం 7 గ్రూపులు ఐక్యరాజ్యసమితి సభ్యత్వం ఉన్న కొన్ని దేశాలకు వెళ్తాయి. ఉగ్రవాదానికి పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోంది, భారత్ లో జరిగే ఉగ్రదాడులకు మూలాలు పాకిస్తాన్ లో ఎందుకున్నయో నేతల బృందాలు వివరించనున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఆవశ్యకతను వివరించనున్నారు.

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



**చెన్నై:** పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ ఈ నెలాఖరులోపు ముగించే విధంగా ముఖ్య నేతలకు తమిళగ వెట్రి కళగం నేత విజయ్ ఆదేశాలు ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను జూన్ నుంచి విస్తృతం చేయడానికి సిద్ధమయ్యారు. పార్టీ ఏర్పాటుతో జిల్లాల కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలను విజయ్ ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో ముఖ్య పదవులన్నీ దాదాపుగా భర్తీ అయ్యాయి. ఇతర కమిటీలలో కొన్ని పదవుల భర్తీ కసరత్తులు జరుగుతున్నాయి. ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణలో విజయ్ ఉన్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న జననాయగన్ చిత్ర షూటింగ్ ఈనెలతో ముగియనున్నట్టు తెలిసింది. ఆ తర్వాత జూన్ మొదటి వారం నుంచి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిగా ప్రజల్లో ఉండబోతున్నారు. ఇందులో భాగంగా విజయ్ పర్యటనలకు సంబంధించి గత రెండు రోజులుగా చెన్నైలో జిల్లాల కార్యదర్శుల సమావేశం విస్తృతంగా సాగుతోంది. పార్టీ ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్ పర్యవేక్షణలో ఈ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ పరంగా అన్ని ప్రక్రియలను, పదవుల భర్తీని ఈ నెలాఖరులోపు ముగించాలని విజయ్ ఆదేశాలు ఇవ్వడం గమనార్హం. జూన్ నుంచి ఆయన పూర్తి స్థాయిలో ప్రజల్లో ఉండబోతున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ సైతం సిద్ధమవుతోంది.

## వీసా గడువు మించిందా..
# బహిష్కరణ వేటు తప్పదు




ఇంటర్నెట్‌డెస్క్: నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్నవారిని ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఎంబసీ పోస్టు పెట్టింది. పర్యాటక, విద్యార్థి, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తోన్న భారతీయులను ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే.. భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తివ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత ఏవైనా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బం దులు ఏర్పడితే.. చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకోసం యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కాగా.. అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. "అమెరికాలో 30 రోజులకు నిబంధనలకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి" అని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

## భారత్‌కు ద్రోహం..
# పాక్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థి అరెస్ట్

**ఛండీగఢ్:** దేశ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థిని హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. వివరాల ప్రకారం.. నిందితుడు దేవేంద్ర సింగ్ ధిల్లాన్ హర్యానాలో పాటియాలలో ఉన్న ఖల్సా కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. అయితే, మే 12న ధిల్లాన్.. తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. ఈ విషయం పోలీసులు దృష్టికి చేరడంతో.. కాలేజీకి వెళ్లి ఆరా తీశారు. అనంతరం, అతడిని పోలీసులు అరెస్టు చేశారు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ దర్యాప్తునకు పంపించారు. ఈ క్రమంలో ధిల్లాన్ విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగంగా.. ధిల్లాన్ గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాకిస్తాన్‌కు వెళ్లినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు తేలిపింది. ఈ మేరకు నిందితుడు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దీంతో, డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఉత్తరప్రదేశ్ చెందిన రవీంద్రకుమార్‌కు సైతం ఇలాగే పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్తాన్‌లోని ఐఎస్‌ఐకు గూఢచర్యం చేస్తున్న కారణంగా రవీంద్రకుమార్‌ను విచారిస్తున్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పనిచేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయితో హానీట్రాప్‌లో చిక్కి.. భారత సైన్యం ఆయుధాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో, అతడి అంశంలో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.



## బిన్‌లాడెన్ హతం తరహాలో ఆపరేషన్ సిందూర్



**ఇంటర్నెట్‌డెస్క్:** ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా హతమార్చిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాక్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరివేసిందని వ్యాఖ్యానించారు. 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా మాట్లాడారు. "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక బెంచ్ మార్క్‌ను నిర్ణయించింది" అని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లిందని అన్నారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11, 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన ఉగ్ర దాడిలో సుమారు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మందిని పొట్టన పెట్టుకున్న అల్‌ఖైదా అధినేత బిన్ లాడెన్‌ను 2011 మే 2న అమెరికా దళాలు హతమార్చిన విషయం తెలిసిందే. యూఎస్ నేవీ సీల్ బృందం ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి అబొట్టాబాద్ కాంపౌండ్‌లో నక్కిన లాడెన్‌ను మట్టుబెట్టింది. నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' పేరిట లాడెన్‌ను హతం చేశారు.

**ఆ దేశాలకు సాయం చేయలేం: ఉపరాష్ట్రపతి**

భారత ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాల ఆర్థిక వ్యవస్థలకు సాయం చేయలేమని ధన్‌ఖడ్ అన్నారు. మనలో ప్రతి ఒక్కరు ఆర్థిక జాతీయవాదం గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాకిస్థాన్‌కు వత్తాసు పలికిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో బాయ్‌కాట్ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## భారత్ దిశగా చైనా గూఢచార నౌక



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్ర ఘటన అనంతరం భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ డ్రాగన్ దేశం కపటబుద్ధి మరోసారి బయట పెట్టుకుంది. ఆ దేశానికి చెందిన గూఢచార నౌక 'ద యాంగ్ యి హావో' భారత్ దిశగా వస్తోంది. ఈ విషయాన్ని డామియెన్ సిమోన్ అనే ఓపెన్‌సోర్స్ ఇంటెలిజెన్స్ నిపుణుడు తెలిపారు. చైనాకున్న గూఢచార నౌకల్లో ఇదొకటి. వీటిని పరిశోధన నౌకలని చైనా చెప్పుకుంటున్నప్పటికీ, వీటిని నిఘా నౌకలుగానే భారత్ తదితర దేశాలు పరిగణిస్తున్నాయి. శాస్త్రీయ పరిశోధనలతో పాటు పౌర, సైనిక అవసరాలను తీర్చేలా వీటిని రూపొందించారు. సముద్ర జలాల్లో పరిశోధనలు, సముద్ర గర్భం మ్యాపింగ్, ఖనిజ, జీవ వనరుల అన్వేషణ పేరుతో సంచరించే ఈ నౌకలు క్షిపణుల గమనాన్ని ట్రాక్ చేయగలవు, సబ్‌మెరీన్ల కదలికలను పసిగట్టడం వంటివి చేయగలవు. తాజాగా, మలక్కా నుంచి బయలుదేరిన ఈ నౌక శ్రీలంక దక్షిణ తీరం దిశగా సాగుతున్నట్లు మ్యాప్‌ను బట్టి సిమోన్ విశ్లేషించారు. ఈ నౌకతో ప్రమాదమేమంటే.. ఇందులో మనుషులతో అవసరం లేకుండా సముద్రం అడుగున సంచరిస్తూ నిఘా కార్యకలాపాలను నిర్వహించే వాహనాలుంటాయి. సముద్రం అడుగున మందుపాతరలు, ఇతర సైనిక కార్యకలాపాలను కనిపెట్టి మ్యాపింగ్ చేస్తాయి. భారత్‌లో క్షిపణి పరీక్షలు, ఇతర సైనిక కార్యకలాపాల సమయంలో చైనా నిఘా నౌకలు పొరుగుదేశాలకు చేరుకుని గూఛచర్యం చేయడం ఇటీవలి కాలంలో మామూలైపోయింది. గతేడాది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని%-%5ను ప్రయోగించిన సమయంలో చైనాకే చెందిన జియాంగ్ యాంగ్ హాంగ్ 01 అనే గూఢచర్య మన దేశ సమీపానికి వచ్చింది. ఒడిశాలోని బాలాసోర్ తీరం వెంబడి క్షిపణి పరీక్షలప్పుడు సైతం చైనా నిఘా నౌకలు తూర్పు తీరానికి సమీపంలోకి వచ్చినట్లు తెలిసింది. విశాఖ తీరంలోని సబ్‌మెరీన్లలోని అణు క్షిపణుల సిగ్నళ్లను సైతం ఇవి కనిపెట్టే అవకాశముందని సమాచారం.

## ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి దెబ్బ



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల అధికారం కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి మరోసారి గట్టి దెబ్బ తగిలింది. 13 మంది కౌన్సిలర్లు ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేశారు. "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం ఉంది. తమకు 15 మంది కౌన్సిలర్ల మద్దతు ఉన్నట్టు కూడా తిరుగుబాటు వర్గం ప్రకటించుకుంది. 2022 ఎంసీడీ ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి ఆప్ అధినాయకత్వం ఎంసీడీలో పలు అవకతలకు పాల్పడిందని, కౌన్సిలర్లకు, పార్టీ నాయకత్వానికి మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడిందని తిరుగుబాటు వర్గం ఆరోపించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లలో దినేష్ కుమార్ (వార్డ్ నెంబర్ 2), హిమానీ జైన్ (వార్డ్ 153), రునాక్షి శర్మ (వార్డ్ 88), ఉషా శర్మ (వార్డ్ 72), అశోక్ పన్వార్ (వార్డ్ 109), సాహిబ్ కుమార్ (వార్డ్ 107), రాజేష్ కుమార్ లడి (వార్డ్ 99), మనీషా కల్రా (వార్డ్ 33), సుమాని అనిల్ (వార్డ్ 22), అశోక్ కుమార్ పాండే (వార్డ్ 109), ముఖేష్ గోయెల్ (వార్డ్ 15), దేవేంద్ర కుమార్ (వార్డ్ 196), హేమ్‌చంద్ గోయెల్ (వార్డ్ 181), రాణి ఖేడా (వార్డ్ 33) ఉన్నారు. కాగా, ఆప్ నాయకత్వంలో ఎంసీడీ పనితీరుతో తాము అసంతృప్తిగా ఉన్నట్టు కౌన్సిలర్ హిమాని జైన్ తెలిపారు. ఆ కారణంతోనో తాను, మరికొందరు కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి 'ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ఏర్పాటుకు నిర్ణయించినట్టు చెప్పారు. ఇంతవరకూ 15 మంది కౌన్సిలర్లు రాజీనామా చేశారని, రాబోయే రోజుల్లో మరికొందరు కూడా తమతో కలిసే అవకాశం ఉందని తెలిపారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

-మొదటిపేజీ తరువాయి

స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నాం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రపరచాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయవద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. గత ప్రభుత్వం పట్టణాల్లో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసిపోయింది. ఇప్పటికి 55 లక్షల టన్నులు తొలగించాం. ఇంకా 30 లక్షల చెత్త రోడ్లపైనే ఉంది. అక్టోబరు 2నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయాలని మంత్రి నారాయణకు చెప్పాను. జపాన్‌లో రోడ్లపై చిన్న పేపర్ ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరిస్తారు. మనం కూడా అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు రాష్ట్రంలో రెండు ఉన్నాయి. రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో కూడా ఈ ప్రాజెక్టులు రాబోతున్నాయి. వీటివల్ల పట్టణాల్లో 90 శాతం చెత్త విద్యుత్‌గా మారుతుంది. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తాం' అని అన్నారు.



### 175 రైతు బజార్లు

'రైతుకు మంచి ధర, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందించాలని 1998లో రైతు బజార్లను నేనే ప్రారంభించా. కూరగాయలు తీసుకువచ్చేందుకు పల్లెవెలుగు బస్సులు ప్రారంభించా. దళారి బెడద లేకుండా చేశాను. రూ.6 కోట్లతో కర్నూలు సీ క్యాంపు రైతుబజార్‌ను ఆధునీకరిస్తాం. రాష్ట్రంలో 125 రైతుబజార్లు ఉన్నాయి. వీటిని ఆదర్శ రైతుబజార్లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతుబజార్లు ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం' అని చంద్రబాబు అన్నారు.

### పల్లెల్లో పుష్కరిణి కార్యక్రమం

'పల్లెల్లో పుష్కరిణి కార్యక్రమానికి శ్రీకారంచుడుతూ చెరువులను శుభ్రం చేయబోతున్నాం. చెరువుల గట్లపై పచ్చదనం పెంపకంతో పాటు వాకింగ్ ట్రాక్‌లుగా ఆధునికీకరిస్తాం. 123 మున్సిపాలిటీల్లో ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేశాం. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఓడీఎఫ్ ప్లస్‌గా నిలిచాయి. 15,995 గ్రామాలను 2026 మార్చి నాటికి ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాయలసీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాం. ఇప్పటికే పలు పరిశ్రమలు వచ్చాయి. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాలంటే ఉద్యాన పంటలకు పెద్దపీట వేయాలి. ప్రస్తుతం 15 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లకు పెంచుతాం. మైక్రో ఇరిగేషన్ కోసం ప్రతి రైతుకు 10 ఎకరాల వరకు 90శాతం సబ్సిడీ ఇస్తాం' అని చంద్రబాబు వివరించారు.

### గ్రీన్ ఎనర్జీ హబ్‌గా సీమ

'రాయలసీమ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోంది. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి ఈ ప్రాంతంలో చేస్తున్నాం. పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక వాడల్లో రూ.5 వేల కోట్లతో మౌలిక వసతులు కల్పించబోతున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. అనంతపురం జిల్లా లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్నాం' అని అన్నారు. 'పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తే రాయలసీమకు గేమ్ చేంజర్ అవుతుంది. ఇప్పటికే రాష్ట్రంలో 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పల్లెల్లో సోలార్ వెలుగులు నింపుతాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇళ్లపై సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. డ్వాక్రా, పొదుపు మహిళను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. చెత్త నుంచీ కంపోస్టు ఎరువు తయారు చేయాలి. తద్వారా సంపదను సృష్టించాలి' అని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, టీజీ భరత్ పాల్గొన్నారు.

### కీరదోస కొని.. ఫోన్ పే

కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతు బజార్‌లో చంద్రబాబు పర్యటించారు. పారిశుధ్య కార్మికులతో కలిసి గంటకు పైగా రైతుబజార్ మొత్తం కలియతిరిగారు. రైతులు, వ్యాపారులతో ముచ్చటించారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పూలను పరిశీలించారు. ఓ మహిళా రైతు వద్దకు వెళ్లి కిలో కీరదోసను కొనుగోలు చేసి ఫోన్‌పే ద్వారా రూ.40 చెల్లించారు. 'ఏమ్మా.. ఫోన్ పే ద్వారా డబ్బు పంపించా. వచ్చిందో.. లేదో? చూసుకో' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ధనలక్ష్మినగర్‌లో రూ.50లక్షలతో జయరాజ్ ఇస్పాత్ సంస్థ నిర్మించనున్న స్వచ్ఛాంధ్ర పార్కుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. పచ్చదనం–పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటారు.

### వ్యర్థానికి అర్థం

వ్యర్థాల రీ సైక్లింగ్‌పై బుద్ధుడి కథ కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. సభలో సీఎం చెప్పిన కథను సభికులు ఆసక్తిగా విన్నారు. 'ఓ రోజు బుద్ధుడు తన శిష్యులతో సమావేశం అవుతారు. ప్రపంచంలో అందరి గురించి ఆలోచించే మీరు.. మీ శిష్యుల సంక్షేమంపై కొంచెం దృష్టి పెట్టాలని ఓ శిష్యుడు కోరుతాడు. నీకేం కావాలని బుద్ధుడు అడగానే.. తన దుస్తులు పూర్తిగా చిరిగిపోయాయని, బయటకు వెళితే అందరు హేళనగా చూస్తున్నారని, తనకు కొత్త బట్టలు కావాలని శిష్యుడు కోరుతాడు. సరే అని బుద్ధుడు కొత్త దుస్తులు ఇవ్వగా.. శిష్యుడు తీసుకొని ఇంటికి వెళ్లిపోతాడు. కొన్నాళ్లకు శిష్యుడిని పిలిపించి తాను ఇచ్చిన కొత్త దుస్తుల గురించి బుద్ధుడు అడుగుతారు' అని చంద్రబాబు వివరించారు.

# నేతలను నిలుపుకొనేది ఎలా

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్?మని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, ఛైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు,



మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గ చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# జనసేన కోటాలో లింగమనేని

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.



## ప్రధాని పర్యటన నేపథ్యంలో నిర్వాహక కమిటీ

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించబోతోంది. ఇలాఉండగా, విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దేను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని చంద్రబాబు సర్కారు పట్టుదలతో ఉంది. యోగా డే ప్రకటించి 10 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జూన్ 21న యోగా డే కార్యక్రమంలో ఏపీ నుంచి ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో దీనిని చరిత్రలో నిలిపోయేలా చేపట్టాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. యోగా డే నిర్వహణపై సీఎం చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్... వన్ హెల్త్'. యోగా డే నాడు నిర్వహించే కార్యక్రమం రాష్ట్రంలో యోగ అభ్యాసానికి నాంది పలకాలి. కనీసం రెండు కోట్ల మందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర–2025' థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు 'యోగా మంత్' పాటించాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. "ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. యోగా చేసేందుకు 68 ప్రాంతాలు గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో 2,58,948 మంది యోగ సాధనకు అవకాశం కల్పిస్తున్నాం" అని అధికారులు వివరించారు. సీఎం మాట్లాడుతూ, 'ఆర్కే బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు... బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించండి. ఐదు లక్షల మందితో కార్యక్రమాన్ని నిర్వహించండి' అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## రైతుల కోసమే కూటమి ప్రభుత్వం ఆలోచనలు

-మొదటిపేజీ తరువాయి

పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు.

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

చేసిన సీఐడీ.. శుక్రవారం రాత్రి ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్టు చేసింది. కడప జిల్లాకు చెందిన ధనుంజయరెడ్డి సర్పంచ్‌గా కొనసాగుతూనే అప్పట్లో ఉన్నతస్థాయి ఉద్యోగం సాధించారు. డెహ్రాడూన్ రాష్ట్రంలో ఉద్యోగం సంపాదించడంతో వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అయన్ను రాష్ట్రానికి బదిలీ చేయించడంతో అప్పటి నుంచి ఇక్కడే కొలువు చేస్తున్నారు.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్నీ తానై పాలన నడిపించి అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఇందులో భాగంగానే మద్యం కుంభకోణానికి సంబంధించి జగన్‌కు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఇక కృష్ణ మోహన్‌రెడ్డి విషయానికొస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ఇడుపులపాయలో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం వైఎస్ కుటుంబాన్ని ఉక్కిరి బిక్కిరి చేసింది. అప్పటికే ఆర్డీవో హోదాలో ఉన్న కృష్ణమోహన్‌రెడ్డి ఇడుపులపాయ అసైన్డ్ భూముల వ్యవహారం తేలిగ్గా పరిష్కరించడంతో ఆయన ఆ కుటుంబానికి మరింత దగ్గరై ఏకంగా తన ఉద్యోగానికి రాజీనామా చేసి వైఎస్ కుటుంబానికి విధేయుడిగా ఉంటూ జగన్ వెంట నడిచారు. మద్యం కుంభకోణానికి సంబంధించి ముడుపుల వ్యవహారంలో కృష్ణమోహన్‌రెడ్డి కీలకంగా వ్యవహించారని సిట్ అధికారులు గుర్తించి అరెస్టు చేశారు.

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

-మొదటిపేజీ తరువాయి

ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## ఏపీకి మీ ఆశీస్సులు అందించండి

స్వర్ణసాగరం న్యూఢిల్లీ



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆశీస్సులు అందించాలని ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆంధ్ర ప్రదేశ్ తన వంతు సహకారం అందించేందుకు దిశానిర్దేశం చేయాల్సిందిగా విన్నవించారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర–2047 విజన్‌ను సాధించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి తోడ్పాటు అందించాలని కోరారు. భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి మంత్రి లోకేశ్ ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి 7:30 గంటల సమయంలో ఢిల్లీలోని మోదీ నివాసానికి వెళ్లిన లోకేశ్ కుటుంబం దాదాపు 2 గంటలు ప్రధానితో గడిపింది. మోదీకి లోకేశ్ శాలువా కప్పి, తిరుమల శ్రీవారి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'యువగళం' కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు. లోకేశ్ నుంచి మొదటి ప్రతిని అందుకున్నారు. మరో పుస్తకంపై మోదీ సంతకం చేసి లోకేశ్‌కు అందించారు. 2024 ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్‌లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర జగన్ అరాచక పాలనను అంతం చేసి, ఎన్డీఏ కూటమి విజయానికి బాటలు వేసిన సంగతి తెలిసిందే. తన నివాసంలో బ్రాహ్మణి, దేవాన్ష్‌లకు ప్రధాని మోదీ ఆశీస్సులు అందించారు. దేవాన్ష్‌ను తన ఒడిలో కూర్చోబెట్టుకుని కుశల ప్రశ్నలు వేశారు. దేవాన్ష్‌కు చదరంగంలో ఉన్న ప్రావీణ్యాన్ని తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా మోదీ చాక్లెట్లను అందజేశారు. రాష్ట్ర పురోగతి కోసం అమరావతి, పోలవరానికి నిధులు అందించడంతో పాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఆర్థిక మద్దతు అందించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరంతరం అండగా ఉన్నందుకు ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ భద్రత, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బలమైన నిర్ణయాత్మక నాయకత్వాన్ని ప్రశంసించారు. ఇటీవల అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు వచ్చిన మోదీ.. కుటుంబంతో కలసి ఢిల్లీకి రావాల్సిందిగా లోకేశ్‌ను ఆహ్వానించారు. మోదీ ఆహ్వానం మేరకు లోకేశ్ తన కుటుంబంతో వెళ్లారు. ప్రధాని మోదీతో భేటీపై నారా బ్రాహ్మణి 'ఎక్స్'లో సంతోషం వ్యక్తం చేశారు. భారత్‌ను గ్లోబల్ పవర్‌గా మార్చేందుకు మోదీ కృషి చేస్తున్నారని... ఆయన ఒక గొప్ప ప్రధానమంత్రి అని ప్రశంసించారు.

# అత్తివరంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

### ఎంపీడీవో విజయలక్ష్మి, కుందాం మాజీ సహకార సంఘం అధ్యక్షుడు కనుమూరు గోపాల్ రెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి మే 17:

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని అత్తివరం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ రేణుక శనివారం నిర్వహించారు. సచివాలయం వద్ద సమావేశం నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విశిష్టతను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండేందుకు చెత్త కుండీలను వినియోగించాలని తెలిపారు. ప్రజలు ఇళ్లలో నుంచి చెత్త తీసుకొచ్చి ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో వేయాలని సూచించారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని తెలియజేశారు. అనంతరం ప్రజల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో తాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రేణుక, కుందాం సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కనుమూరు గోపాల్ రెడ్డి, సర్పంచ్ రమణయ్య, నాయకులు వేలూరు అనిల్ రెడ్డి, ఇల్లు గురు తేజ, కోటి తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం మే 17

కనిగిరి నియోజకవర్గ వెలిగండ్ల మండలంలోని పాపనబత్తిని తిరుపతయ్య వరలక్ష్మి కుమార్తె రమణ, కడెం వెంకటరామయ్య వరలక్ష్మి కుమారుడు వెంకటేష్ కళ్యాణ్ కుప్పన పోయిన వెంకటరామయ్య పద్మావతి కుమార్తె దివ్య ఇల్లూరి పుల్లారెడ్డి కిచమ్మ కుమార్తె ధనలక్ష్మి వివాహ వేడుకల్లో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం టీచర్ దేవసహాయం సైకం ఏడుకొండలురెడ్డి తాతపూడి సురేష్ తాతపూడి నాని వైసీపీ శ్రేణులు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనకి కృషి చేయాలి డి పి ఓ సుధాకర్ రావు

### కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి

కాణిపాకం మే 17 స్వర్ణ సాగరం




స్వచ్ఛ ఆంధ్ర సాధనకై కృషి చేయాలి డి పి ఓ సుధాకర్ రావుప్రభుత్వ లక్ష్యమైన స్వచ్ఛ ఆంధ్ర సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు తెలిపారు . ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ బీట్ ది హీట్ లో భాగంగా ఆయన కాణిపాకం గ్రామ పంచాయతీ లో పాల్గొని సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు ,అనంతరం బస్ స్టాప్ వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. సచివాలయం భవనం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, డీపీఆర్సీ కోఆర్డినేటర్ షణ్ముగం, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు సౌందర్ రాజన్, పంచాయతీ సిబ్బంది, మహిళా సభ్యులు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శ్రీ బుర్రా మధు సూదన్ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం మే 17

సీ యస్ పురం మండలం బాలుపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన విగ్రహం ప్రతిష్టతలో మాజీ శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించ్చారు. దేవాలయం నిర్మాణంకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందించి టిటిడి బోర్డు నుండి పది లక్షల రూపాయలు శాంక్షన్ చెపించినందుకు బుర్రా మధు సూదన్ యాదవ్ కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధు వరులను ఆశీర్వాదించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం మే 17

వెలిగండ్ల మండలం కొట్టాలపల్లి గ్రామంలో వేంపాటి పాపారావు కుమార్తె మరియు రామగోపాలపురం గ్రామంలోని కుప్పన బోయిన వెంకటరామయ్య కుమార్తె వివాహ వేడుకలలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని నూతన వధూవరులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వాదించ్చారు. ఈ కార్యక్రమంలో మంద్రు రమేష్ బాబు,యస్ యన్ రసూల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పేరం నాగరాజు నాయుడు జన్మదిన వేడుకలు..

ఏర్పేడు స్వర్ణ సాగరం:-



ఈరోజు పేరం నాగరాజు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పేడు మండలం హెడ్ కోటర్సులో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు నాయుడు గుణ యాదవ్ రాచేటి సుబ్రహ్మణ్యం కే కే రమణ రవి నాయుడు గోల్డ్ మాన్ నాయుడు కైలాసం హరినాథ్ రెడ్డి గోపాల్ రెడ్డి శివారెడ్డి నిరంజన్ బాబు నరేంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# స్వామి వారి హుండీ లెక్కింపు

### 26 రోజులుకు గాను స్వామి వారి హుండీ ద్వారా ఆదాయం1,75,36,760

కాణిపాకం మే 17 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామి వారి హుండీ లెక్కింపును పర్యవేక్షించిన ఆలయ ఈవో పెంచల కిషోర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 26 రోజులకు రాబడిన ఆదాయం 1,75,36,760 రూపాయలు,బంగారం 49 గ్రాములు,వెండి 1 కిలోల 425 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 10,569 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా -41,660 రూపాయలు.ఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ 208 డాలర్స్ . సింగపూర్ 112 డాలర్స్. మలేషియా 32. రింగ్గిట్స్ . యూఏఈ 170.ధీరమ్స్ .ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, చిత్తూరు అసిస్టెంట్ కమి షనర్ చిట్టెమ్మ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబా బు,హరి మాధవరెడ్డి, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్ష కులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బం ది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, పాల్గొన్నారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# "పారుదల కాలవ పాలం గట్టుతెగ్గొట్టి ఎల్లరాయి తొలగించారు.పోలీసులకు ఫిర్యాదు."

### మీడియాతో మహిళా రైతు ఆవేదన సర్దుబాటు చేసిన పోలీసులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 17






మండలంలోని పేడూరు రెవిన్యూ పరిధిలో పొలం గలిగి పాముల వారి పాలెం లో నివాసముంటున్న రైతు మహిళ పద్మజ శనివారం తన పొలం పారుదల కాలువ గట్టును పక్క సాగు చేస్తున్న రైతులు చదును చేస్తూ జెసిబి తో తొక్కించి ఎల్లరాయిని తొలగించారని మహిళను అయిన తనను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తోటపల్లి గూడూరు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మహిళా రైతుతెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై వీరేంద్రబాబు తన సిబ్బందితో కలిసి మహిళ ఫిర్యాదు చేసిన పొలం వద్ద ఇరువర్గాలను విచారించారు. సర్దుబాటు క్రమంలో సమస్యను సర్ధ పెట్టే ప్రయత్నం చేశారు .తొలగించిన గట్టును సరిచేయాలని కొలతలు ఇతర వ్యవహారాలు రెవెన్యూ శాఖను సంప్రదించాలని హితవు పలికారు.

# "విలుకాని పల్లిలో స్వచ్ఛ ఆంధ్ర




### కూటమిపాలన నిర్ణయాలు హర్షనీయం సర్పంచ్ పావని

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 17

మండలంలోని పిలుకానిపల్లి గ్రామపంచాయతీలో కూటమిపాలన ఆదేశాలతో మూడవ శనివారం బీట్ ద హీట్ లో భాగం గా విలుకానిపల్లి బస్ స్టాండ్ మరియు వాటర్ ట్యాంక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది మరియు గ్రామ పారిశుధ్య కార్యక్రమాలలో సర్పంచ్ గోపిరెడ్డి పావని స్వయంగా పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలన్న తలంపుతో కూటమి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తన పంచాయతీలో ప్రతి మూడవ శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నట్లు సర్పంచ్ పావని స్పష్టం చేశారు

# నరుకూరు పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 17

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర మూడవ శనివారం లో భాగంగా మండలంలోని నరుకూరు గ్రామపంచాయతీ బస్టాండ్ వద్ద శనివారంమజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ బాధ్యులు మాట్లాడుతూ రహదారి మార్గంలో పోయేవారికి ఆయా అవసరాల నిమిత్తం నరుకూరు వచ్చు వారికి ఈ వేసవికాలంలో మజ్జిగ చలివేంద్రం ద్వారా దాహార్తి తీర్చగలదన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక అన్నం శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# 31 నవెంకటేశ్వర మత్స్యకార పాలెం లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### మాధవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 17

మండలంలోని కోడూరు గ్రామపంచాయతీ కొత్తకోడూరు వెంకటేశ్వర మత్స్యకార పాలెం లో ఈనెల 31నశ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దకాపు ఆవుల మునిరత్నం తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు మాధవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలోసంగీత నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# అపోలో ఆసుపత్రిలో డైరెక్ట్ యాంటీరియర్ అప్రోచ్ పద్ధతిలో శస్త్ర చికిత్సలు




స్వర్ణసాగరం తవణంపల్లి మే 17

చెన్నై అపోలో ఆసుపత్రిలో డైరెక్ట్ యాంటీరియర్ అప్రోచ్ అధునాతన పద్ధతులతో తుంటి మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అరగొండ అపోలో ఆసుపత్రి ఏవో చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. శనివారం వారు అరగొండ అపోలో ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో అధునాతనమైన డైరెక్ట్ యాంటీరియర్ అప్రోచ్ పద్ధతిలో ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు ఏడు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్లో నిర్వహించిన రోగి అదే రోజు లేచి ఎటువంటి ఆధారం లేకుండా నడవగలుగుతుందని నెల రోజుల్లో తమ వ్యక్తిగత కార్యకలాపాలను యధావిధిగా చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆపరేషన్ల ద్వారా జాయింట్లలో స్థిరత్వం మెరుగవుతుందన్నారు అపోలో చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్లను తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో అరగొండ అపోలో ఆసుపత్రిలో కూడా ఈ విధమైన అదునాతన డైరెక్టర్ అప్రోచ్ ఆపరేషన్లను నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఏవో చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, పిఆర్ఓ కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థికి బంగారు పతకం



స్వర్ణసాగరం చిత్తూరు మే 17

చిత్తూరు నగరం మురకంబట్టు సమీపంలోని ఆర్ వి ఎస్ నగర్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల కు చెందిన బి ఫార్మసీ విద్యార్థినికి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందజేశారు. బీఫార్మసీ 2020–24 కు చెందిన పి లిఖిత రెడ్డి అనే విద్యార్థిని అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ 14 స్నాతకోత్సవంలో యూనివర్సిటీ ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శనివారం బంగారు పథకాన్ని అందుకున్నారు. బంగారు పతకం అందుకున్న విద్యార్థిని లిఖిత రెడ్డిని కళాశాల చైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్, రావూరి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ జ్యోతిశ్వరి మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఈనెల 19న తవణంపల్లి వైస్ ఎంపీపీ ఎన్నిక




స్వర్ణసాగరం తవణంపల్లె మే-17

తవణంపల్లి మండలం నందు వైస్ ఎంపీపీ పదవి ఖాళీ అయినందువల్ల ఆ కాలిని భర్తీ చేయుటకు ఎన్నికల సంఘం నోటిపికేషన్ జారీ చేసి ఉన్నది. అందులో భాగంగా ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు గాను ఎన్నికల అధికారిగా మండల డిపిఓ సుధాకర్ రావు ని ఎన్నికల అధికారిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికలలో భాగంగా డిపిఓ సుధాకర్ రావు ఎన్నికలు జరుగు ప్రదేశం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఈ ఎన్నిక మే 19 సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని ఇందులో తవణం పల్లె మండలం కు సంబంధించిన 15 మంది మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి ఒకరిని వైస్ ఎంపీపి గా ఎన్నుకోవాల్సి ఉంటుందని ఈ ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహిస్తాను అని డిపిఓ సుధాకర్ రావు తెలియజేశారు.

# ఎ పి జి ఈ ఎ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 17

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం శనివారం కనిగిరి పట్టణం లోని వైష్ణవి మహిళా డిగ్రీ కాలేజి నందు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు,రాయితీలు, పి ఆర్ సి గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిశీలించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి కనిగిరి తాలూకా నుండి అధిక సంఖ్యలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వర రెడ్డి, కనిగిరి తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు,జి వి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కె. ప్రసాద్ రెడ్డి, ఎస్ కె మస్తాన్ వలి, పి. గోపినాథ్, సంయుక్త కార్యదర్శులు చంద్ర కుమారి, ఉస్మాన్ బాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర” కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి - ఎం.ఎల్.ఏ ఉగ్ర నరసింహారెడ్డి






కనిగిరి స్వర్ణ సాగరం మే 17

స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర” కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపడుతున్న “స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర” కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ సంరక్షణ కోసం మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించాలని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కనిగిరి పురపాలకసంఘము ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో 'బీట్ ది హీట్' అంశంపై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మొక్కలను నాటి సంరక్షించే చర్యలను శనివారం చేపట్టారు.పామూరు బస్టాండ్ సెంటర్ లో ఉచిత మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు,ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు.స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణహితమైన వస్తువుల ఉత్పత్తి, వినియోగంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని వారు ఆకాంక్షించారు. మొక్కలను నాటి సంరక్షించడం, పార్కులను అభివృద్ధి చేయడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షించేందుకు కృషి చేస్తామని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ డానియల్ జోసెఫ్, మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది,ఐ సి డి ఎస్, ఆరోగ్య శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా మొక్కలు నాటిన :జిల్లా కలెక్టర్

చెట్లు నాటడం తో పాటు వాటి సంరక్షణ

బాధ్యత కూడా మనం తీసుకోవాలి

చిత్తూరు, స్వర్ణసాగరం,మే17



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, మున్సిపల్ పరిధిలో కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాతావరణ కాలుష్య నియంత్రణకు పచ్చదనం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మొక్కల పెంపకం పర్యావరణాన్ని కాపాడడంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యం కాపాడుకోవడంలోముఖ్యమన్నారు. వాతావరణం మార్పులను తగ్గించడంలో మొక్కలు ఉపయోగపడతాయని, సూర్యుడి నుండి వచ్చే రేడియేషన్ తగ్గించేందుకు ఉపయోగపడతాయని, తద్వారా చర్మ కాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రత తో పాటు పచ్చదనం పెంపులో భాగంగా మొక్కలను నాటడం, వాటి సంరక్షణ వ్యక్తిగత భాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించి కలెక్టరేట్ ను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పచ్చదనం పెంపునకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ ఆవరణంలో పచ్చదనం పెంపునకు తీసుకుంటున్న చర్యలపై డిఆర్ఓ వివరిం చారు.ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసుదేవన్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధరిణి నాయుడుకు సన్మానం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 17



బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన నలగాంపల్లి గ్రామానికి చెందిన బంగారుపాళ్యం మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఎన్ పి జయచంద్ర నాయుడు కుమారుడు ఎన్ పి ధరణి నాయుడును నలగాంపల్లి గ్రామ పంచాయతీ బిసి కాలానికి చెందిన యువనాయకులు వెంకటేష్,శివ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నలగాంపల్లి బిసి కాలనీ యువకులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కరుణానిధి కుమార్తెకు బీ.టెక్ బంగారు పథకాలు




వావింటపర్తి శ్రీవైష్ణవికి బి బి.టెక్ బంగారు పతకాలు

నెల్లూరు స్వర్ణ సాగరం మే 17

నెల్లూరు నగరానికి చెందిన వావింటపర్తి శ్రీవైష్ణవికి అనంతపురంలోని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (JNTU-A) బి–టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో రెండు బంగారు పతకాలను ప్రకటించింది. ఈపతకాలను శనివారం ఆ యూనివర్శిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ బంగారు పతకాలను శ్రీవైష్ణవికి అందజేశారు. ఈ పతకాలతో పాటు బి–టెక్ అవార్డ్ ఆఫ్ డిగ్రీ సర్టిఫికెట్నును అందజేశారు . శ్రీవైష్ణవి తల్లిదండ్రులు వావింటపర్తి కరుణానిధి, నాగలక్ష్మి. కరుణానిధి నెల్లూరు ఆంధ్రజ్యోతి దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తుండగా, తల్లి నాగలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. ప్రముఖ చరిత్రకారుడు, చరిత్రగల సీమ గ్రంథకర్త, తహసీల్దార్ స్వర్గీయ వావింటపర్తి కృష్ణారావు మనుమరాలు శ్రీవైష్ణవి . . బంగారు పతకాలను సాధించిన శ్రీవైష్ణవి మాట్లాడుతూ ఇస్రో లేదా డి ఆర్ డి ఓలో శాస్త్రవేత్తగా చేరి దేశానికి సేవలందిస్తానని చెప్పారు.

# నేడే ఎమ్మెల్యే చే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణీ

వ్యవసాయ అధికారి వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే17



సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం ఉదయం 9.30 గంటలకు వరిగొండ గ్రామంలో వ్యవసాయ శాఖ యాంత్రికరణ ద్వారా మంజూరైన ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి శిరీష రాణి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో ఘనంగా జరిగిన రైతు సదస్సు

## విజయవంతంగా ముగిసిన కార్యక్రమాలు

ముత్తుకూరు స్వర్ణ సాగరం మే 17

మండలంలోని బ్రహ్మదేవి గ్రామంలో జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎస్ వి అగ్రికల్చరల్ కాలేజ్ విద్యార్థులు డాక్టర్ శాంతి డాక్టర్ జోష్నా ఆధ్వర్యంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు డాక్టర్ శాంతి , డాక్టర్ జోష్నా అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్నారాణి, టిడిపి అధ్యక్షుడు రమేష్ , నీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డాక్టర్ లోకేష్ బాబు , హెూమ్ సైన్స్ సుజాత గారు, ప్రొఫెసర్ దీప్తి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిషరీస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శాంతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన రైతు సదస్సు యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచారు . అలాగే ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా పూర్తి కావడానికి దోహదపడిన గ్రామ రైతులకు మరియు ప్రజలకు విశేష ధన్యవాదములు తెలియజేయడం జరిగింది మరియు జోష్ణ మాట్లాడుతూ రావేపులో భాగంగా ఇక్కడ నివసిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులను బాగా చూసుకొని విద్యార్థులకు వ్యవసాయంమెల కువలను నేర్పినందుకు ధన్యవాదములు తెలియజేశారు. రమేష్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలి అని తెలియజేశారు అదేవిధంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామస్తు లతో వాళ్లకు ఉన్న అనుభవాలను ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ లోకేష్ బాబు ఈ గ్రామంలోని రైతులకు వివిధ వ్యవసాయ సాంకేతికగా పరిజ్ఞానాన్ని తెలియచెప్పారు.




# వైసిపి హయాంలో పనిచేసిన అధికారుల వలన రాష్ట్రానికి తలవంపులు

స్వర్ణసాగరం తవణంపల్లె మే-17

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయం లో కొందరు అధికారుల వలన రాష్ట్రానికి తలవంపులు తీసుకొచ్చారు. పలువురు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు జగన్ కి ఊడిగం చేయటం వలన ఈరోజు ఊచలు లెక్కపెట్టే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగబద్ధమైనటువంటి పదవుల్లో ఉంటూ రాజ్యాంగబద్ధంగా పనిచేయకుండా రాజారెడ్డి రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేసి ఈరోజు జైలు బాట పడుతున్నారు .

కోట్లాది రూపాయలు ప్రజాదనాన్ని కాపాడవలసినటు వంటి అధికారులు జగన్ అడుగులకు మడుగులు ఒత్తి రాష్ట్రానికి భారతదేశంలోనే చెడ్డ పేరు తీసుకొచ్చారు. వాళ్ల తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐఏఎస్ లను భయపెట్టి వాళ్ళ దగ్గర తప్పుడు పనులు చేయించి జైలు బాట పట్టించారు. వీటిని నుండి గుణపాఠం నేర్చుకోని కొందరు బ్యూరోక్రాట్లు ఈరోజు జైలు బాట పడుతున్నారు. రాష్ట్రంలో డిజిపి స్థాయి అధికారి సీతారామాంజనేయులు, అదేవిధంగా ఐఏఎస్ అధికారులు, కేంద్ర సర్వీస్ అధికారులు వాసుదేవ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి తో పాటు పలువురు జైలు బాట పట్టడం దురదృష్టకరం. రాజశేఖర్ రెడ్డి హయాంలో పనిచేసి ఓఎంసీ కేసులో రాజగోపాల్ నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడటం, జగన్మోహన్ రెడ్డికి చేసిన పాపాలకి వీళ్లకు కూడా భాగస్వామి ఉండటం వలన అధికారులతో జైలు నిండుతున్నాయి అధికారుల కుటుంబాలు మనోవేదనకు లోనౌ వుతున్నాయి. ప్రజలకు సహాయం చేయకుండా... అధికారులు వైసీపీ నాయకులకు వంత పాడటం వలన ఈరోజు జైలుకు వెళుతూ, రాష్ట్రానికి తలంపులు తీసుకొస్తున్నారు.ఈ ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ పాల్గొన్నారు.




# లాషీమ్ ఫ్రాన్స్ సహకారంతో త్రాగునీటి సమస్య పరిస్కార్యమే ముఖ్య ధ్యేయం.




గుడిపాల స్వర్ణసాగారం మే 17 :

గుడిపాల మండల పరిధిలో త్రాగునీటి సమస్య ఏ యానాదుల గ్రామంలో ఏర్పడిన వాటిని పరిస్కరించడమే ముఖ్య ధ్యేయమని డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమ్యూనిటీ మెంబర్ రవి అదికారులు అన్నా రు ,శనివారం న్యూ యానాదుల కాలనీ గుడిపాల పంచాయతీ గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం నూతన బోరును డ్రిల్ చేశారు ,ఈ సందర్భంగా నూతన బోరును ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా, చిత్తూరు కమ్యూనిట్ ఆల్ నేటివ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ – స్వచ్ఛంధ సంస్థ పనిచేస్తున్నామని ప్రజల ఎలాంటి సమస్య వున్న లాషీమ్ ఫ్రాన్స్ సహకారంతో తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ .రవి గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ సుధాకర్ రావు డి పి ఆర్ సి ఇంచార్జ్ షణ్ముగం




తవణంపల్లె స్వర్ణసాగరం మే-17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన స్వర్ణాంధ్ర స్వచంద్రా సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకరరావు తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం లో జరుగు స్వర్ణాంధ్ర స్వచాంద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు మరియు జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ ఇన్చార్జి షణ్ముగం తవణంపల్లి మండలం తవణంపల్లి గ్రామపంచాయతీ నందు నిర్వహించిన స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్ల్యు పిసి షెడ్ నందు మొక్కలు నాటడం జరిగింది అలాగే బస్టాండ్ ఆవరణ నందు గల చలివేంద్రం ను జిల్లా పంచాయతీ అధికారి చే ప్రారంభం చేయడమైనది. అలాగే గ్రామంలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లకు డిపిఓ తో సన్మానం చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీడి డబ్ల్యుఎంఏ, ఏపీఓ ఏంజి ఎన్ ర్ ఈ జిఎస్, ఏ ఓ, ఎంపీడీవో ఆఫీస్ మరియు సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, సంఘమిత్ర పాల్గొని మానవహారం ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.

# బంగారు పతకం అందుకున్న శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని








పూతలపట్టు స్వర్ణ సాగరం మే 17

పూతలపట్టు మండల పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆర్వీఎస్ నగర్ చిత్తూరు ఆంధ్ర ప్రదేశ్. ఈ కళాశాల కు చెందిన విద్యార్థిని పి.లిఖిత రెడ్డి బీఫార్మసీ (2000– 2024) అనంతపురంలో జేఎన్టీయూ యొక్క 14వ స్నాతకోత్సవంలో బంగారు పతకాని సాధించినందుకు గాను కళాశాల చైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్ రాహుల్ శ్రీనివాసులు, మరియు ప్రిన్సిపల్ జ్యోతిశ్వరి ఇతర అధికారులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర,స్వచ్ఛఆంధ్ర పై ప్రతిజ్ఞ



అమరాపురం స్వర్ణ సాగరంమే17

అమరాపురం తహసిల్దార్ కార్యాలయం ఆవరణం నందు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ కార్యక్రమం స్థానిక తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞను తహసిల్దార్ అధికారులు నాయకులు ప్రజల సమక్షంలో ప్రతిజ్ఞ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా మార్చడానికి తామందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు జయకుమార్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, రామచంద్రప్ప, మారుతి ప్రసాద్ ,దాదా పీర్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, విరుపసముద్రం మంజునాథ్, మాజీ సర్పంచులు కుమారస్వామి, ప్రకాష్, తిప్పజ్జ, కృష్ణమూర్తి, శివన్న ,తిప్పేస్వామి, శివకుమార్ లతోపాటు వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం



అమరాపురం స్వర్ణ సాగరంమే17

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం తహశీల్దార్ బి. లక్ష్మినరసింహం, ఎంపిడిఓ రామారావులు చలివేంద్రం ప్రారంభించారు. ప్రతినిత్యం కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ,టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు జయకుమార్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి,, రామచంద్రప్ప, మారుతి ప్రసాద్ ,దాదా పీర్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, విరుపసముద్రం మంజునాథ్, మాజీ సర్పంచులు, ప్రకాష్, కృష్ణమూర్తి, శివన్న ,తిప్పేస్వామి, శివకుమార్ లతోపాటు వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పరిసరాల్లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం

రేణిగుంట స్వర్ణ సాగరం మే 17





పట్టణము శివార్లలోని స్నేహ వినైల్ కంపెనీ సమీపంలో గల మురికి కాల్వలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహన్నీ వీఆర్వో కే సుబ్రమణ్యం ఫిర్యాదు తో రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. లభించిన మృత దేహం మగ వ్యక్తి గా గుర్తించి వయసు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, ఎత్తు సుమారు 5.9 అడుగులు, రంగు చామనఛాయ, మెడలో స్టీల్ చైను, కుడి చేతికి స్టీలు కడియం పెట్టుకొని ఉండినట్టు గుర్తిస్తూ, బ్లూ రంగు ఫుల్ షర్ట్ పై నల్లని గీతలు కలవని, వక్క రంగు ప్యాంటు వేసుకొని ఉండినట్టు తెలిపారు. అయితే మద్యం మత్తులో డ్రైనేజీ కాలువలో పడి మరణించి ఉండవచ్చు లేదా మరి ఇతర కారణముల వలన మరణించి ఉండవచ్చు అని రేణిగుంట పోలీసులు విచారణ చేపట్టారు. సదరు ఫిర్యాదు పై క్రైమ్ నెంబర్. 135/2025 యూ/ఎస్ 194 బీ ఎన్ ఎస్ ఎస్ ( డెత్ కాస్ నాట్ నో) గా కేసు నమోదు చేసి సదరు డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఎస్.వీ మెడికల్ కాలేజీకి పంపారు. సదరు గుర్తు తెలియని మగ వ్యక్తి యొక్క ఆచూకీ తెలిపిన యెడల తగిన బహుమతి ఇవ్వబడును అని పోలీసులు తెలిపారు.

# తుడా చైర్మన్ పదవి దివాకర్ రెడ్డి కి ఇవ్వడం సముచితం

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



డాలర్స్ గ్రూప్ అధినేత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి దివాకర్ రెడ్డి కి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు లోకేష్ లు తుడా చైర్మన్ పదవిని ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నామని కన్నాలి ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశాడు. ఈ మేరకు ఆయన నివాసంలో కలిసి డాక్టర్ సి దివాకర్ రెడ్డి ని ఆత్మీయ ఆలింగనం చేసుకుని శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు

# లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో ధరణి నాయుడు కు సన్మానం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 17

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ పి ధరణి నాయుడు ను శనివారం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొకా ప్రకాష్ నాయుడు,రవి నాయుడు,సూరి నాయుడు,మైనారటి నాయకుడు షబీర్,ఉమాపతి, విజయ్,మహేష్,తగ్గువారిపల్లి యువకులు పాల్గొన్నారు

# భారత సైన్యానికి సంఘీభావంగా సత్యవేడులో తిరంగా ర్యాలీ!



సత్యవేడు స్వర్ణ సాగరం మే 17

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం తిరుపతి జిల్లా సత్యవేడు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో... టిడిపి, కూటమి పార్టీ శ్రేణుల కలసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాలకు సంఘీభావంగా జాతీయ జెండాలు చేతపట్టుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి బాబు, పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ....దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడుతున్న వీర జవాన్లకు మద్దతుగా నిలిచే బాధ్యత మన అందరిపై ఉందన్నారు, అమరులైన వీర జవాన్ల కుటుంబానికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో భారీగా తిరంగా ర్యాలీ




## పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి



ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రద్ధాంజలి ఘటించారు. మన జాతీయ పతాకానికి గౌరవం, ఆపరేషన్ సింధూరం విజయవంతం, మన వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం చిహ్నంగా వాడవాడలా విజయోత్సవ తిరంగా ర్యాలీలను కోలాహలంగా నిర్వహించారు.అందులో భాగంగానే బెరివారి మండపం కూడలి నుండి నాలుగు మాడా వీధుల గుండా త్రివిధ దళాల సైనికుల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా విజయోత్సవ ర్యాలీ. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని చెప్పుకోవడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి బీజేపీ నేత కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు సైనికుల నైపుణ్యాన్ని, దేశ సేవకుడిగా అహర్నిశలు కృషిచేసిన గౌ నరేంద్ర మోదీ సేవలను కొనియాడారు. కూటమి నాయకులు ర్యాలీలో దారి పొడవునా వందేమాతరం, భారత్ మాతాకీ జై అని నినదిస్తూ... జాతీయ జెండాలను చేతపట్టి ముందుకు సాగిన తిరంగా ర్యాలీ చూపరులకు కోలాహలంగా హెూరెత్తించారు. తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, సామంచి శ్రీనివాసులు, డాలర్ దివాకర్ రెడ్డి, చంద్రప్ప పాల్గొని దేశానికి శ్రేయస్సుకరంగా రక్షణ కవచంగా నిలిచిన సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేనా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆర్సెస్, విశ్వహిందూ పరిషత్తు, తెలుగు యువత, జనసైనికులు, పట్టణ ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించండి

వరదయ్యపాలెం ,స్వర్ణ సాగరం మే 17

ఎంఐజి లే అవుట్ ను త్వరగా పూర్తి చేయాలి.

వరదయ్యపాలెంలో బీసీ బాలికల హాస్టల్ ను త్వరగా ప్రారంభించాలి పేదల ఇళ్ల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించండి.జేసీ శుభం బన్సల్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి వరదయ్య పాలెం లో ఇల్లు లేని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను కోరారు.శనివారం ఎమ్మెల్యే తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదయ్యపాలెం లో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, వాటిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని జేసీ ని కోరారు.అలాగే వరదయ్యపాలెం కు బీసీ బాలికల హాస్టల్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని, మంజూరైన హాస్టల్ ను త్వరగా ప్రారంభించి విద్యార్థినులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.సత్యవేడు మండలం వా నెల్లూరు లో తుడా నిధులతో ఎం.ఐ.జి లే అవుట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.చివరగా సత్యవేడు నియోజకవర్గంలోని పేదల ఇంటి స్థలాలకు పోజిషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఏడు మండలాల తహశీల్దారు లకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తప్పక ఆదేశాలు ఇప్పిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.తన



వినతులకు జేసీ శుభం బన్సల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆది మూలం వెల్లడించారు.

# చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా మనం తీసుకోవాలి

## పంచాయతీ కార్యదర్శి రాజన్న

గుడిబండ , స్వర్ణసాగరం, మే17

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శి రాజన్న పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం మోరుబాగల్ సచివాలయంలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, పరిధిలో ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదనన్నారు. వాతావరణ కాలుష్య నియంత్రణకు పచ్చదనం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మొక్కల పెంపకం పర్యావరణాన్ని కాపాడడంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యం కాపాడుకోవడంలో ముఖ్యమన్నారు. సిరికల్చర్ అసిస్టెంట్ నరసింహమూర్తి మాట్లాడుతూ వాతావరణం మార్పులను తగ్గించడంలో మొక్కలు ఉపయోగపడతాయని, సూర్యుడి నుండి వచ్చే రేడియేషన్ తగ్గించేందుకు ఉపయోగపడతాయని, తద్వారా చర్మ కాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రత తో పాటు పచ్చదనం పెంపు లో భాగంగా మొక్కలను నాటడం, వాటి సంరక్షణ వ్యక్తిగత భాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి




రాజన్న, సచివాలయం సిబ్బంది నరసింహమూర్తి, నళిన, సాయికుమార్, సుజాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ కాంత్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాల పంపిణీ..



అమరాపురం స్వర్ణ సాగరం మే 17

అమరాపురం మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం దగ్గర గతంలో డబ్బులు కట్టిన రైతులకు మండల నాయకుల సమక్షంలో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో డబ్బు కట్టిన రైతులకు మొత్తంగా 45 ఎచ్ టి పి స్ప్రేయర్లు, మూడు బోదుల గుంటకలు, ఆరు ఐదు మడకలు, ఒక విత్తనం గొర్రు, ఐదు బ్రష్ కట్టర్లు, ఒకటి పవర్ వీడర్ రావడం జరిగిందని వారికి పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.. ప్రస్తుతం మార్చి బడ్జెట్ అయిపోయిందని, ఈ పథకం ఇప్పుడు అమల్లో లేదని రాబోవు ఖరీఫ్ కాలంలో మళ్లీ ఈ పథకం వచ్చినప్పుడు ఎవరికైనా రైతులకు కావాలంటే ఖచ్చితంగా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎన్ గణేష్, మద్దన కుంట రఘు యాదవ్, అమరాపురం పంచాయతీ మాజీ కన్వీనర్ ఎన్ నాగరాజు యాదవ్, మడకశిర తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్ వ్యవసాయ అధికారి మంజునాథ్ , విస్తరణ అధికారి అమర్నాథ్ రెడ్డి రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్, పవిత్ర ,మహాలక్ష్మి రైతులు తదితరులు,పాల్గొనడం , జరిగింది..

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 17



కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్లో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంతత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరానికి పెద్ద ఎత్తున వృద్ధులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి అద్దాలు చుక్కల మందులు పంపిణీ చేయడం జరిగింది.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ర్యాలీ

రేణిగుంట స్వర్ణ సాగరం మే 17




స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రేణిగుంట లో ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచ్ నాగేషం సమక్షంలో పట్టణ వీధులలో ప్రజలకి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రజల స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రజలను పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కోసం నిర్వహిస్తున్నట్టు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ నగేష్, ఈఓపిఆర్డి ప్రభురావు, సెక్రటరీ మణి, సచివాలయ సిబ్బంది మరియు సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# టవర్ మంటతో బీఎస్ఎన్ఎల్ సంస్థ గుర్తుకొచ్చింది



రేణిగుంట స్వర్ణ సాగరం మే 17

రేణిగుంట పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్దనున్న బిఎస్ఎన్ఎల్ టవర్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు ప్రమాదానికి గురైన సెల్ టవర్లో ఎయిర్టెల్ బిఎస్ఎన్ఎల్, జియో నెట్వర్కులు కొనసాగేవి.

# ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కు సంఘీభావం తెలిపిన కూటమినేతలు

స్వర్ణ సాగరం - శ్రీకాళహస్తి



ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కు సంఘీభావంగా శ్రీకాళహస్తి పట్టణంలో కూటమి నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి నాయకులు శనివారం చేపట్టిన సంఘీభావ ర్యాలీ విజయవంతమైంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేతృత్వంలో జాతీయ జెండాలు చేతబట్టి పట్టణ నాలుగు మాడ వీధుల్లో భారత సైన్యానికి మద్దతుగా ర్యాలీ చేపట్టారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం అంతం కావాలని నినాదాలు చేశారు. పలువురు నేతల పాల్గొన్నారు.

# నీలకంఠాపురం దేవస్థానములలో హనుమాన్ జయంతి వేడుకలు

## నీలకంఠాపురం దేవస్థానములు.

## ఆలయ కమిటీ చైర్మన్.

## డాక్టర్.ఎన్ .రఘువీరారెడ్డి.

రోళ్ల స్వర్ణ సాగరం మే 17

22.05.2025 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం మరియు ఆలయ ఆవరణంలో ఉన్న యాగశాలలో ప్రత్యేక హెూమము. ఉదయం 11:30 ని.కు కాలని లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి కలశంతో ఊరేగింపుగా నీలకంఠాపురం దేవస్థానములకు చేరుకొని అక్కడ ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహం ఆలయ మాడవీధులలో ప్రకారోత్సవంగా వచ్చి తోపులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం









నుండి కలశంతో ఊరేగింపుగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చేరుకొని అక్కడ స్వామి వార్లకు విశేష పూజలు అనంతరం మహా మంగళారతి తీర్థ ప్రసాద వినియోగం...సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహం ఆలయ మాడవీధులలో ప్రాకారోత్సవం ఉంటుంది అని ఆలయ కమిటీ వారు తెలిపారు...కావున భగవత్ భక్తులందరూ స్వామివారి సేవలో పాల్గొనవలసిందిగా మనవి...



# రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు

## మంచు విష్ణు సంచలన కామెంట్స్




గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్. ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అని అన్నాను అని మంచు విష్ణు తెలిపాడు ..మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్ కదా . అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే అని అతనితో చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను అని మంచు విష్ణు అన్నారు. తన తండ్రి సంతోషమే తనకు ముఖ్యమని.. ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ ఆయనకు చెడ్డపేరు తీసుకురాకూడదని మంచు విష్ణు అన్నారు.

## చిరంజీవి- అనిల్ రావిపూడి సినిమా..

# ఎంట్రీ ఇచ్చేసిన హీరోయిన్

చిరంజీవి- అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లోకి నయనతార  ఎంట్రీ ఇచ్చేశారు. ఈమేరకు తాజాగా చిత్రయూనిట్ ఒక వీడియోను షేర్ చేస్తూ  స్వాగతం పలికింది. కొద్దిరోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవం జరిగింది. సాహు గారపాటి, సుష్మితా కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిరంజీవి 'రా' (రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్) ఏజెంట్‌గా కనిపించనున్నారనే టాక్ తెరపైకి వచ్చింది.  భీమ్స్ సెసిరోలియో సంగీతం అందించనున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ మూవీ 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.
వీవస్త్రు%157లో నయనతార నటిస్తున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి.  దీనిని ధృవీకరిస్తూ నయనతారతో ఒక ఫన్నీ వీడియోను క్రియేట్ చేసి విడుదల చేశారు. జూన్‌లో ప్రారంభం కానున్న షూటింగ్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ చిత్రంతో చాలారోజుల తర్వాత నయనతర హీరోయిన్‌గా తెలుగులో మళ్లీ అడుగుపెడుతున్నారు.  ఇక ఈ సినిమా కోసం అతిథి పాత్రలో వెంకటేశ్ నటించనున్నారనే వార్త ప్రచారంలో ఉంది. ఈ సినిమాప్రారంభోత్సవంలో చిరంజీవిపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి వెంకటేశ్ క్లాప్ కొట్టారు... సో.. అతిథి పాత్ర చేస్తున్నారు కాబట్టిప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొన్నారనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ విషయం గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది




# దాదా సాహెబ్ ఫాల్కే గెటప్‌లో ఎన్టీయార్ స్టిల్స్ బయటకు...

దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి అనే పేరు సెన్సేషన్ అనే పదం రెండూ చెట్టాపట్టాలేసుకుని పక్కపక్కనే నడుస్తుంటాయి. ప్రస్తుతం మహేష్‌బాబుతో సినిమాకు సంబంధించి ఒక్క వార్తా బయటకు రాకుండా సినీ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఈ సక్సెస్ ఫుల్ డైరెక్టర్... ఇటీవలే తాను తీయబోయే మహాభారతం సినిమా గురించి ఓ అప్‌డేట్‌గా హీరో నాని కి పాత్ర ఇవ్వనున్నట్టు చెప్పి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అదే క్రమంలో ఇప్పుడు మరోసారి ఆయన అంతకు మించిన సంచలనాన్ని సృష్టించారు. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను సినిమాగా సమర్పించబోతున్నానని  ప్రకటించారు. అంతేకాదు ఆయన చేసిన ప్రకటనను బట్టి చూస్తుంటే ఆ సినిమాలో కథానాయకుడి  పాత్రను జూ.ఎన్టీయార్ పోషించబోతున్నారని దాదాపుగా రూఢీ అయింది. నిజానికి ఇది ఆయన రెండేళ్ల నాడే చెప్పిందే అయినప్పటికీ... ముడి సరకు అంతా రెడీ అయిపోయింది... ఇక షూటింగ్ పట్టాలెక్కబోతోంది అని ఆయన ప్రకటనతో తేలిపోయింది. తాజాగా ఆయన చేసిన పోస్ట్ ఇలా  ఉంది..“నేను మొదటిసారి కథ విన్నప్పుడు, అది నన్ను మరేదీ లేని విధంగా భావోద్వేగపరంగా కదిలించింది. బయోపిక్‌ను సినిమాగా తీయడం చాలా కష్టం,  ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా గురించి ఊహించడం మరింత సవాలుతో కూడుకున్నది. అయితే మా అబ్బాయిలు దానికి సిద్ధంగా ఉన్నారు సగర్వంగా, మేడ్ ఇన్ ఇండియాను ప్రజంట్ చేస్తున్నాను” రాజమౌళి ఈ చిత్రాన్ని ప్రకటించి రెండు సంవత్సరాలు అయింది. అప్పుడే ఈ చిత్రానికి మేడ్ ఇన్ ఇండియా అని పేరు పెట్టారు. ఇలా రాజమౌళి పోస్ట్ చేశారో లేదో... అలా ఈ పాత్రకు ఎన్టీయార్ పోషించబోతున్నారని వార్తలు వ్యాపించాయో లేదో... అంతే... ఆధునిక సాంకేతిక యుగపు నిపుణులు తమ టాలెంట్‌కు పదును పెట్టారు. దాదా సాహెబ్ ఫాల్కే పాత్రలో యంగ్ టైగర్ ఎలా ఉంటాడు అనేదానిపై తమ ఊహలకు  రూపాల్ని ఇస్తున్నారు. వారికి అత్యాధునిక ఏఐ వంటి టెక్నాలజీలు తోడయ్యాయి.  దాంతో జూనియర్ ఎన్టీఆర్ దాదా గెటప్ చిత్రాలు ఇంటర్నెట్‌లో తుఫానుగా మారాయి,  ఏఐ రూపొందించిన ఈ చిత్రాలలో జూనియర్ ఎన్టీఆర్ దాదాసాహెబ్ ఫాల్కే పాత్రలో ఇమిడిపోయినట్టు కనిపిస్తున్నాడు,  ఖాదీ కుర్తా ధరించి, కళ్ళద్దాలు  గడ్డం తో ఆకట్టుకుంటున్నాడు



# ఎన్టీఆర్ బర్త్‌డే స్పెషల్.. థియేటర్స్‌లో 'యమదొంగ'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మోహన్ బాబు, ప్రియమణి, మమత మోహన్‌దాస్ కాంబినేషన్‌లో వచ్చిన ఐకానిక్ సోషియో ఫాంటసీ చిత్రం 'యమదొంగ' బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా ఈ చిత్రాన్ని మే 18 నుంచి రీ రిలీజ్ చేయనున్నారు. రీ రిలీజ్ కోసం టీం అమితంగా శ్రమించినట్లు తెలుస్తోంది. 'యమదొంగ'ను 8%ఖ%లో స్కాన్ చేసి, 4%ఖ% నాణ్యతకు కుదించి, అసాధారణమైన దృశ్య అనుభవాన్ని అందించేలా సిద్ధం చేశారు. ఈ అత్యాధునిక టెక్నాలజీతో అభిమానులు సినిమాను మరింత ఉన్నత నాణ్యతలో ఆస్వాదించవచ్చు. సోషల్ మీడియాలో 'యమదొంగ' రీ రిలీజ్ సందడి జోరుగా సాగుతోంది. ప్రధాన నటీమణులు ప్రియమణి, మమత మోహన్‌దాస్ షూటింగ్ రోజుల జ్ఞాపకాలను పంచుకుంటూ విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాజమౌళి దర్శకత్వ విజన్, ఎంఎం కీరవాణి సంగీతంతో 'యమదొంగ' మరోసారి తెరపై సందడి చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున రీ రిలీజ్ చేస్తున్నారు.

# 'పూరిసేతుపతి' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్ఎమ్ క్రేజీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతికి జోడీగా ఆమె కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, నిహారిక ఎన్ఎమ్ ఇటీవలే తమిళంలో 'పెరుసు' సినిమాతో నటిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూరి జగన్నాథ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌లో ఆమెకు కీలక పాత్రలో అవకాశం వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. PuriSethupathi అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నిహారిక ఎన్ఎమ్ సోషల్ మీడియాలో తన కంటెంట్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు ఆమె పాన్ ఇండియా సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుందనే వార్తలతో అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ఆమె నటిగా కెరీర్‌లో మరో ముఖ్యమైన అడుగు కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 2025 నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఈ సినిమాలో టబు, కన్నడ నటుడు దునియా విజయ్ కూడా ముఖ్య పాత్రల్లో నటించనున్నట్లు సమాచారం.